తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460

https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
10 ఆగస్టు 2026
సంపుటి 03
సంచిక 301
పేజీలు 8
వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com



# ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- గిరిజనులతో మమేకమైన ముఖ్యమంత్రి
- మౌలిక వసతులు, విద్యకు ప్రాధాన్యం
- హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణకు హామీ

విజయవాడ, ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. గిరిజన సంస్కృతి,

➤ మిగతా 2వ పేజిలో..

# కొమరం భీమ్ ఆశయాలే ఆదర్శం: సీతక్క

- అశ్వారావుపేటలో విగ్రహావిష్కరణ
- ఆదివాసీ హక్కుల పరిరక్షణకు కట్టుబాటు
- రూ.1,200 కోట్ల అభివృద్ధి పనులు
- భాష, సంస్కృతి పరిరక్షణకు ప్రాధాన్యం



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 9 : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అశ్వారావుపేటలో ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఆదివాసీ సమాజం భారీ సంఖ్యలో పాల్గొని కొమరం భీమ్ పోరాట స్ఫూర్తిని స్మరించుకుంది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొమరం భీమ్ ఆశయాలు నేటికీ ఆదివాసీ సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వ పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. అడవి, భూమి హక్కులతో పాటు విద్య, ఉపాధి, గృహాలు, మౌలిక సదుపాయాలు అందేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఆదివాసీ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు, పండుగలు, జీవన విధానాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. యువత విద్యను అభ్యసించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రభుత్వం

➤ మిగతా 2వ పేజిలో..



## క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు ఘన నివాళి


- భారత్ జోడో భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం
- మహాత్మా గాంధీ 'చేయండి లేదా చావండి' పిలుపును స్మరించిన సీఎం డీకే శివకుమార్
- బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల త్యాగాలకు నివాళి
- కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతల

బెంగళూరు, ఆగస్టు 9 క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం సందర్భంగా బెంగళూరులోని భారత్ జోడో భవన్‌లో ప్రత్యేక కార్యక్రమం

➤ మిగతా 2వ పేజిలో..

## ఏడు నెలల తర్వాత హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- కెనడాలో భారతీయ సంతతి యువతి దారుణ హత్య
- ప్రియుడే హత్య చేసినట్లు పోలీసుల నిర్ధారణ
- విదేశాల నుంచి నిందితుడిని కెనడాకు రప్పించిన అధికారులు
- తొరంటో విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు



➤ 2వ పేజిలో..




# పోలీసింగ్‌లో కొత్త సవాళ్లు: డీజీపీ సి.వి. ఆనంద్

- వరంగల్‌లో పోలీసింగ్ సమీక్ష
- సైబర్ నేరాలపై అప్రమత్తం
- డ్రగ్స్ నిర్మూలనకు కఠిన చర్యలు
- మౌలిక పోలీసింగ్‌కే ప్రాధాన్యం

వరంగల్, ఆగస్టు 9 : ఒకప్పుడు నక్సలిజం పోలీసింగ్‌లో అతిపెద్ద సవాలుగా ఉండేదని, ప్రస్తుతం సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ఆర్థిక నేరాలు, రోడ్డు భద్రత వంటి అంశాలు ప్రధాన సవాళ్లుగా మారాయని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. ఆదివారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పనితీరును సమీక్షించిన ఆయన, సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మౌలిక పోలీసింగ్‌ను విస్మరించరాదని అధికారులకు

➤ మిగతా 2వ పేజిలో..



## లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారికి పట్టువస్త్రాలు

- బోనాల సందర్భంగా ప్రభుత్వ తరఫున సమర్పించిన మంత్రులు
- అమ్మవారిని దర్శించుకున్న పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ
- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 9: ఆషాఢమాస బోనాల ఉత్సవాల్లో భాగంగా లాల్‌దర్వాజాలోని శ్రీ సింహవాహిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు మంత్రి కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, రాష్ట్రంలో శాంతి, సౌభాగ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా మంత్రులు

➤ మిగతా 2వ పేజిలో..

# పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ

- నల్లబెల్లిలో పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కేసీఆర్
- భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్న బీఆర్ఎస్ అధినేత
- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- పిల్లల భవిష్యత్తుకు పార్టీ అండగా ఉంటుందని హామీ



వరంగల్, ఆగస్టు 9: తెలంగాణ ఉద్యమ నాయకుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదివారం నల్లబెల్లిలో పరామర్శించారు. పెద్ది స్వగృహానికి చేరుకున్న కేసీఆర్ ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. పరామర్శ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను స్మరించుకుంటూ కేసీఆర్ భావోద్వేగానికి గురయ్యారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న సమయంలో కంటతడి పెట్టుకున్నారు. పెద్ది మరణం పార్టీకి, తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ది కుటుంబానికి రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో రూ.1 కోటి చొప్పున మొత్తం రూ.2 కోట్లు కేటాయించగా, ఆయన తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ.25 లక్షలను ఆమె పేరుతో బ్యాంకులో జమ చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన పత్రాలను కుటుంబ

➤ మిగతా 2వ పేజిలో..

## పెద్ది కుటుంబానికి బీఆర్ఎస్ అండ



సభ్యులకు అందజేశారు. పెద్ది పిల్లల చదువు, భవిష్యత్తు, కుటుంబ సంక్షేమానికి సంబంధించిన అంశాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేసీఆర్ హామీ ఇచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి దశదినకర్మ అనంతరం జిల్లా పార్టీ నాయకులతో సమావేశమై కుటుంబానికి అందించాల్సిన ఇతర సహాయ కార్యక్రమాలపై కూడా నిర్ణయాలు తీసుకుంటామని బీఆర్ఎస్ వర్గాలు వెల్లడించాయి. కుటుంబానికి అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని పేర్కొన్నాయి. కేసీఆర్ నల్లబెల్లి పర్యటన సందర్భంగా దారిపొడవునా బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చి స్వాగతం పలికాయి. పలుచోట్ల కాన్వాయ్‌ను ఆపి కార్యకర్తలను పలకరించిన కేసీఆర్ వారికి ధైర్యం చెప్పారు. జై తెలంగాణ, జై కేసీఆర్ నినాదాలతో నల్లబెల్లి ప్రాంతం మార్మోగింది.

## కొమరం భీమ్ ఆశయాలే ఆదర్శం: సీతక్క

కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా సుమారు రూ.1,200 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, గృహ నిర్మాణం వంటి రంగాల్లో మరిన్ని పనులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కృషి చేస్తోందన్నారు.

ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ఆదివాసీ సమాజంలో ఐక్యత, చైతన్యం, విద్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కొమరం భీమ్ అర్బన్ పార్కులో గిరిజన మ్యూజియం, గిరిజన విద్యా వికాస భవనం ఏర్పాటు కోసం ప్రభుత్వ సహకారం అందించాలని కోరారు. ఆదివాసీ చరిత్రను భావితరాలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ కొమరం భీమ్, రాంజీ గోండు, సమ్మక్క-సారలమ్మ వంటి ఆదివాసీ వీరుల పోరాట గాథలను యువతకు పరిచయం చేసే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక వసతుల రంగాల్లో ఆదివాసీల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యా చందన, జెడ్పీ సీఈవో నాగలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, ఆదివాసీ జేఏసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసింగ్‌లో కొత్త సవాళ్లు: డీజీపీ సి.వి. ఆనంద్

సూచించారు. ఎన్ఐటీలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీ-స్పార్క్, సీఐడీ అధికారులు సైబర్ నేరాల ధోరణులు, దర్యాప్తు విధానాలు, నూతన సాంకేతిక వ్యవస్థలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ప్రజల సమస్యలకు వెంటనే స్పందించడం, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని చెప్పారు.

తన పోలీసు సేవా జీవితానికి వరంగల్‌తో ప్రత్యేక అనుబంధం ఉందని డీజీపీ గుర్తు చేసుకున్నారు. జిల్లా శిక్షణతో ప్రారంభమైన తన సేవలు, అనంతరం వరంగల్ రూరల్ ఎస్పీగా పనిచేసిన రోజులు మరువలేనివని తెలిపారు. నక్సలిజం తీవ్రంగా ఉన్న కాలంలో ల్యాండ్‌మైన్ పేలుళ్లు, దాడుల మధ్య పోలీసులు విధులు నిర్వర్తించారని, నేడు రాష్ట్రంలో నెలకొన్న శాంతిభద్రతలు పోలీసు అమరుల త్యాగాల ఫలితమని పేర్కొన్నారు. గత ఏడాది తెలంగాణలో సైబర్ నేరాల కారణంగా ప్రజలు సుమారు రూ.1,700 కోట్లు కోల్పోయారని డీజీపీ వెల్లడించారు. మోసపోయిన వెంటనే ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. అధిక లాభాల పేరుతో జరిగే పెట్టుబడి మోసాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే తొలి స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు.

చిన్నారులను లక్ష్యంగా చేసుకుని చాక్లెట్ల రూపంలో మాదకద్రవ్యాలను వ్యాప్తి చేసే ప్రయత్నాలు ఆందోళనకరమని డీజీపీ పేర్కొన్నారు. ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణలో విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజెంటేషన్‌లో కమిషనరేట్ పరిధిలో 50 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, 3,758 మంజూరైన పోస్టుల్లో 782 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. బీహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చి చైన్‌స్నాచింగ్, బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం చేపట్టిన 'నేను సైతం' కార్యక్రమాన్ని డీజీపీ అభినందిస్తూ, సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌ను మరింత విస్తరించి ప్రజల భద్రతను బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు.

## లాల్‌దర్వాజా సింహవాహిని అమ్మవారికి పట్టువస్త్రాలు

పేర్కొన్నారు. ఆషాఢమాసంలో అమ్మవార్లకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించడం తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని తెలిపారు. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి ఆలయంలో బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు, ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఆలయ పరిసరాల్లో భక్తి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ సంస్థల చైర్మన్లు, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, పోలీస్ కమిషనర్ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ ప్రియాంక ఆలా తదితరులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని నగరంలోని పలు అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రజలందరికీ మంత్రులు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆదివాసీల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సంప్రదాయాలు, జీవన విధానాన్ని గౌరవించేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆదివాసీ ప్రజలతో మమేకమై వారి సమస్యలు, అవసరాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అడవితో, ప్రకృతితో ముడిపడి ఉన్న గిరిజన సమాజం దేశ సాంస్కృతిక వారసత్వంలో కీలక భాగమని అన్నారు. ప్రకృతిని కాపాడుకుంటూ జీవించే ఆదివాసీల జీవన విధానం సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి రంగాల్లో అత్యుత్తమ ప్రమాణాలు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఉపాధి అవకాశాల విస్తరణతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. గిరిజన యువత ఆధునిక రంగాల్లో రాణించేలా శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు వివరించారు. గిరిజనుల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని చంద్రబాబు స్పష్టం చేశారు. వారి భూములు, జీవనాధారాలు, సాంస్కృతిక గుర్తింపును కాపాడుతూ అభివృద్ధి ఫలాలు ప్రతి



కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన ప్రజల జీవితాల్లో సమగ్ర మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి ప్రకటించారు. అభివృద్ధి, సంక్షేమం, సాధికారత అనే మూడు లక్ష్యాలతో గిరిజన ప్రాంతాల పురోగతికి నిరంతరం పనిచేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## ఏడు నెలల తర్వాత హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- కెనడాలో భారతీయ సంతతి యువతి దారుణ హత్య
- ప్రియుడే హత్య చేసినట్లు పోలీసుల నిర్ధారణ
- విదేశాల నుంచి నిందితుడిని కెనడాకు రప్పించిన అధికారులు
- తొరంటో విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

టొరంటో, ఆగస్టు 9 : కెనడాలో భారతీయ సంతతికి చెందిన 30 ఏళ్ల యువతి హిమాన్షు ఖురానా హత్య కేసులో ఏడు నెలల తర్వాత నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. గత ఏడాది డిసెంబర్ 19న టొరంటోలోని వెల్లింగ్టన్ స్ట్రీట్ వెస్ట్, స్ట్రాచన్ అవెన్యూ ప్రాంతంలో హిమాన్షు హత్యకు గురయ్యారు. మరుసటి రోజు పోలీసులకు సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మొదట ఈ ఘటనను అనుమానాస్పద మృతిగా పరిగణించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. అనంతరం ఇది హత్యగా నిర్ధారణైంది. హిమాన్షు మృతికి సంబంధించి ఆమెకు పరిచయస్తులు, సమీప వ్యక్తులు, ఆమె వ్యక్తిగత సంబంధాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేశారు. ఈ కేసు ఆ సమయంలో టొరంటోలో నమోదైన 40వ హత్యగా పోలీసులు గుర్తించారు.

దర్యాప్తులో హిమాన్షుతో కొంతకాలంగా సంబంధంలో ఉన్న అబ్దుల్ గఫూరి అనే 32 ఏళ్ల వ్యక్తిపై పోలీసులకు అనుమానాలు బలపడ్డాయి. అతడే హిమాన్షును హత్య చేసినట్లు ఆధారాలు లభించడంతో నిందితుడిగా గుర్తించారు. ఇద్దరి మధ్య విభేదాలు హత్యకు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే హత్యకు అసలు కారణం దర్యాప్తు పూర్తయిన తర్వాతే స్పష్టమవుతుందని అధికారులు తెలిపారు. హత్య అనంతరం అబ్దుల్ గఫూరి పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు పోలీసులు జాతీయ స్థాయిలో అరెస్టు వారెంట్ జారీ చేశారు. అతడి ఫొటోలు, వివరాలను బహిరంగంగా విడుదల చేసి ప్రజలకు సమాచారం అందించారు. నిందితుడి ఆచూకీ తెలిసిన వారు పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడు కెనడా వెలుపలికి వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. దీంతో అంతర్జాతీయ సంస్థల సహకారంతో అతడి ఆచూకీ కోసం ప్రయత్నాలు కొనసాగించారు. అనంతరం అతడిని కెనడాకు రప్పించడంలో అధికారులు విజయం సాధించారు. టొరంటో విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే పోలీసులు అబ్దుల్ గఫూరిని అదుపులోకి తీసుకున్నారు. అయితే అతడు ఏ దేశంలో ఉన్నాడనే వివరాలను పోలీసులు వెల్లడించలేదు. అబ్దుల్ గఫూరిపై ఫస్ట్ డిగ్రీ హత్య కేసు నమోదు చేసినట్లు టొరంటో పోలీసులు తెలిపారు. హిమాన్షు హత్య జరిగిన ఏడు నెలల అనంతరం నిందితుడు అరెస్టు కావడంతో కేసు దర్యాప్తులో కీలక ముందడుగు పడింది. హత్యకు దారితీసిన కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకునేందుకు విచారణ కొనసాగుతోందని, దర్యాప్తు ఆధారంగా తదుపరి న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## క్విట్ ఇండియా ఉద్యమ వీరులకు ఘన నివాళి



నిర్వహించారు. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కార్యక్రమంలో పాల్గొని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన యోధులకు ఘనంగా నివాళులర్పించారు. మహాత్మా గాంధీ ఇచ్చిన 'చేయండి లేదా చావండి' పిలుపుతో దేశ ప్రజల్లో స్వాతంత్ర్య కాంక్ష మరింత బలపడిందని డీకే శివకుమార్ గుర్తుచేశారు. బ్రిటిష్ సామ్రాజ్య పాలనలో కొనసాగిన అణచివేత, దురాగతాలకు ముగింపు పలకాలని క్విట్ ఇండియా ఉద్యమం ద్వారా ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్రిటిష్ పాలకులపై పోరులో ఎన్నో ఇబ్బందులు ఎదురైనా వెనుకడుగు వేయకుండా దేశం కోసం నిలబడిన వారి ధైర్యసాహసాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర్య పోరాటంలో కీలక ఘట్టంగా నిలిచిందని డీకే శివకుమార్ అన్నారు. మహాత్మా గాంధీ పిలుపుతో ప్రజలు పెద్ద సంఖ్యలో ఉద్యమంలో భాగస్వాములయ్యారని, స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల స్ఫూర్తిని నేటి తరాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేపీసీసీ అధ్యక్షుడు బీకే హరిప్రసాద్‌తో పాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ పదాధికారులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం సాధించడంలో వారి పాత్రను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశభక్తి, పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని నాయకులు పేర్కొన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడంతో పాటు స్వాతంత్ర్య పోరాట చరిత్రను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# వైద్య విద్యార్థిని ప్రియాంక మృతి

- కిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- ఈ నెల 3న మద్యం మత్తులో కారు నడిపి.. మెడికోపైకి ఎక్కించిన యువకులు
- ఆ ఇద్దరినీ కఠినంగా శిక్షించాలి: తండ్రి
- ప్రభుత్వం పూర్తి అండగా ఉందని, సీఎం, డిప్యూటీ సీఎంలు స్పందించారని వెల్లడి
- నిందితులను వదలబోమన్న ఎస్పీ
- 20 లక్షల సాయం ప్రకటించిన చంద్రబాబు
- మృతి వార్తతో కాలేజీలో విషాదఛాయలు

రాజమహేంద్రవరం/హైదరాబాద్, ఆగస్టు 9: ఏడు రోజులుగా మృత్యువుతో పోరాడిన వైద్య విద్యార్థిని ప్రియాంక ఇక లేరు. ఆదివారం మధ్యాహ్నం ఆమె తుదిశ్వాస విడిచినట్లు సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. హెల్త్ బులిటెన్ ప్రకారం.. రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన ప్రియాంకను ఈ నెల 6 తెల్లవారుజామున 2:12 గంటలకు కిమ్స్ ఆస్పత్రిలో చేర్చారు. అంతకుముందు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆమెకు జీసీఎస్(గ్లాస్గో కోమాస్కేల్) తక్కువగా ఉండటంతో ఇన్‌ట్యూబేట్ చేసి వెంటిలేటర్‌పై ఉంచారు. అనంతరం, కిమ్స్‌లో 3 రోజులు వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ఆదివారం పరిస్థితి విషమించి ఆమె మృతి చెందారు.

### ఏం జరిగింది?

వైద్య విద్యార్థిని కనికే ప్రియాంక.. తన స్నేహితుడు, మరో వైద్య విద్యార్థి వేనుతురుమల్లి వెంకట దుర్గా సాయి ఉమేశ్ ద్విచక్ర వాహనంపై ఈ నెల 3న రాజమహేంద్రవరంలోని ఓ మాల్‌లో సినిమా చూసి బయటకు వెళ్తున్నారు. అప్పటికే రెండో ఆట సినిమా చూడడానికి మద్యం సేవించి మాల్ వద్దకు వచ్చిన ఇద్దరు యువకులు సెక్యూరిటీ సిబ్బంది లోపలికి అనుమతించకపోవడంతో వారితో గొడవ పడ్డారు. తర్వాత నిందితులు తమ కారు(ఏపీ 40 జెఎఫ్ 6299)లో వేగంగా బయటకు వెళ్లడానికి ప్రయత్నించగా సెక్యూరిటీ సిబ్బంది గేటు మూయడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో నిందితులు కారును అత్యంత వేగంగా నడుపుతూ ముందు వెళుతున్న ప్రియాంక ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరూ కిందపడిపోగా.. ప్రియాంకపై నుంచి కారు ఎక్కించడంతో తల, ముక్కు, చెవులు, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఉమేశ్ కూడా గాయపడ్డారు. బాధితులను వెంటనే జీఎ?సఎల్ ఆస్పత్రికి తరలించారు. రెండు రోజుల తర్వాత మెరుగైన వైద్యం కోసం ప్రియాంకను సికింద్రాబాద్‌లోని కిమ్స్‌కి తరలించారు. అప్పటి నుంచి చికిత్స పొందుతున్న ప్రియాంక ఆదివారం కన్నుమూశారు. కాగా, ప్రియాంక మృతి వార్తతో వైద్య విద్యార్థులు కన్నీటిపర్యంతమయ్యారు. ప్రియాంక ఫొటోను పెట్టి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు.

### కఠిన శిక్ష పడేలా చేస్తాం: ఎస్పీ

ప్రియాంక మరణం విచారకరమని, నిందితులకు కఠిన శిక్షపడే విధంగా సాక్ష్యాధారాలతో నిరూపిస్తామని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ స్పష్టంచేశారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ మేరకు ఆదేశాలిచ్చారని తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. "ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరంలోని ఓ మాల్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి జీఎ?సఎల్ మెడికల్ కళాశాలలో ఎండీ రేడియాలజీ మొదటిసంవత్సరం చదువుతున్న ఉమేశ్ ఫిర్యాదు మేరకు.. 4న మొదట ప్రమాద కేసుగా(134/2026), బీఎన్ఎస్ 125(బీ) సెక్షన్‌తో ఎఫ్ఐఆర్ నమోదు చేశాం. సీసీ టీవీ దృశ్యాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి అదే రోజున ఈ కేసులోని సెక్షన్‌ని బీఎన్ఎస్ 110 రెడ్‌విత్3(5) అంటే హత్యాయత్నానికి సమానమైన నేరం కిందకు మార్చు చేశాం. నిందితులు రాజమహేంద్రవరంలోని మోరంపూడికి చెందిన సూరవరపు దిశ్వంత్, లాలాచెరువుకు చెందిన దేశాభక్తుల ఆంద్రూ జోసెఫ్ ఎడ్వర్డ్ పరారుకాగా, సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధార సహాయంతో ఇద్దరినీ ఈ నెల 6న అరెస్టు చేసి 7న కోర్టులో ప్రవేశపెట్టాం. ఈ నెల 21 వరకూ కోర్టు రిమాండు విధించింది. నిందితులను పోలీస్ కస్టడీకి కోరుతూ త్వరలోనే పిటిషన్ వేయనున్నాం. డాక్టర్ ప్రియాంక మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో 106(2) రెడ్‌విత్ 3(5) సెక్షనుగా మార్చు చేశాం. కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి త్వరితగతిన చార్జిషీటు దాఖలు చేస్తాం" అని ఎస్పీ వివరించారు.

### ఘటనపై అనుమానాలున్నాయి: మెడికో తండ్రి

"నా కుమార్తె ప్రియాంక ద్విచక్ర వాహనాన్ని మూడుసార్లు ఢీకొట్టారు. ఈ ఘటనపై అనుమానాలు ఉన్నాయి." అని ప్రియాంక తండ్రి వెంకటేశ్ పేర్కొన్నారు. ఆదివారం రాజమహేంద్రవరంలోని ప్రకాశంనగర్ పోలీస్ స్టేషనుకు వచ్చిన ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. బలమైన సెక్షన్లు నమోదు చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. "కేసు తప్పుదోవ పడుతుందేమోనని వాస్తవాలు తెలుసుకోవడానికి వచ్చాం. కచ్చితంగా నిందితులు తప్పించుకొనే అవకాశమే లేదు. మాకున్న సందేహాలను పోలీసులు నివృత్తి చేశారు.

THARANGALU DAILY NEWS
సోమవారం, 10 ఆగస్టు , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# దొంగల కోటయ్య ఆశయాలను సాధిస్తాం, వై విక్రమ్

•టేకులపల్లి లో ఘనంగా జరిగిన కోటయ్య ప్రథమ వర్ధంతి సభ



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :** ఖమ్మం ఖనాపురం హవేలీ ప్రాంతంలో పార్టీ విస్తరణ కోసం అహర్నిశలు పాటుపడ్డ వ్యక్తి దొంగల కోటయ్య అని సి పి ఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ తెలిపారు.ఆదివారం టేకులపల్లి లో కోటయ్య స్తూపం వద్ద ఘనంగా పార్టీ శ్రేణులు నివాళి అర్పించారు. ఈ సభకు పార్టీ డివిజన్ నాయకులు చిలకల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వై విక్రమ్ మాట్లాడుతూ ఆనాడు టేకులపల్లి ప్రాంతంలో వుంటున్న వందలాది కుటుంబాలు అనేక సమస్యలతో సతమతమవుతున్న సమయంలో దొంగల కోటయ్య ఆధ్వర్యంలో పలు ఆందోళనలు చేసిన ఫలితంగా ఇంటి నివాస పత్రాలు, రేషన్ కార్డులు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఖమ్మం నగరంలో అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని చేసిన ఆందోళనలో వరంగల్ జైల్ కు వెళ్ళడం జరిగింది అని, కోటయ్య స్ఫూర్తితో పలువురు కార్యకర్తలు ఈనాడు నాయకులు గా ఎదిగారని తెలిపారు. వైరా రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయానికి ఆర్థికంగా, హార్దికంగా తన వంతు సహాయం అందించారు అని కొనియాడారు. అనేక రైతాంగం సమస్యలపై నిరంతరం పోరాటాలు చేశారు అని గుర్తు చేశారు. తన కుటుంబ సభ్యులను కూడా పార్టీలో పనిచేసే విధంగా వారిని చైతన్యవంతం చేశారు అని తెలిపారు. కోటయ్య ఆశయాలను కొనసాగించాలా పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. ఈ సభలో నాయకులు పి రమ్య, వెంకటాద్రి, పోతురాజు బాలరాజు, దొంగల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# సాగరం దుర్గమ్మ ఆలయంలో చోరీ



**జఫర్గడ్ ప్రతినిధి,ఆగస్టు 9, (తరంగాలు):** మండలంలోని సాగరం దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం దుర్గమ్మ ఆలయంలో శనివారం రాత్రి ఆలయ తాళం పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనలో అమ్మవారి కి సమర్పించిన వెండి కండ్లను దొంగలు అపహరించారు. అదేవిధంగా ఆలయంలోని రెండు ఎత్తుకెళ్లి సమీపంలోని వ్యవసాయ పత్తి పంటలో హుండీలను పగలగొట్టి అందులోని భక్తుల సమర్పించిన బంగారం వెండి చోరీ చేశారు. అమ్మవారి వెండి కండ్ల విలువ సుమారు పది తులాలు అనగా 25000, హుండీలోని సొమ్ము అందాజా 25000 ఎత్తుకెళ్లి ఉంటారని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక సర్పంచ్ తాటికాయల మమత చేతన్ కుమార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 8 తరంగాలు** యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదాద్రి జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నాయకులతో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులందరికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్ గిరీష్, జిల్లా ఇన్చార్జి కైసర్, జిల్లా ఉపాధ్యక్షులు సాయి వరుణ్ మున్సిపల్ వైస్ చైర్మన్ పోతాం శెట్టి మంజుల జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి , మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతున్నాక ప్రమోద్ కుమార్ , బర్రె జాంగిర్ మరియు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా తాటికాయల రాజేందర్





**జఫర్గడ్ ప్రతినిధి, ఆగష్టు 9,(తరంగాలు):** మండల కేంద్రంలో స్థానిక రామాలయం దగ్గర ఏర్పాటు చేసిన ఫోటొగ్రాపర్స్ యూనియన్ మీటింగ్ లో భాగంగా జిల్లా కార్యవర్గ సభ్యులు తిప్పరబోయిన కృష్ణ అధ్యక్షతన నూతన అధ్యక్షున్ని ఎన్నికోవడం జరిగింది.రాజేందర్ మాట్లాడుతూ ఈ పదవి నాకు గౌరవం మాత్రమే కాదు ప్రతి సభ్యుడి పట్ల ఒక గొప్ప బాధ్యత మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని గుండెల్లో పెట్టుకుని, ప్రతి ఫోటోగ్రాఫర్‌కు అండగా నిలుస్తూ, మన అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేయడానికి నిజాయితీతో, నిబద్ధతతో పనిచేస్తాను ప్రతి ఫోటోగ్రాఫర్ మన అసోసియేషన్‌లో సభ్యుడిగా ఉండేలా కృషి చేస్తాను కుటుంబ భరోసా పథకంతో ప్రతి సభ్యుడి కుటుంబానికి భరోసా కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తాను సభ్యుడికి కష్టం వస్తే అది ఒక్క సభ్యుడి కష్టం కాదు మనందరి కష్టం ఆపదలో ఉన్న ప్రతి సభ్యుడికి అండగా నిలబడి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ముందుంటాను మన హక్కుల కోసం మన గౌరవం కోసం మన సంక్షేమం కోసంఅందరం ఒక్కటిగా నిలబడి, మన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్‌ను మరింత శక్తివంతంగా తీర్చిదిద్దుకుందాం మనలో ఐక్యత ఉంటే మన వృత్తికి గౌరవం పెరుగుతుంది మనలో నమ్మకం ఉంటే మన సంఘానికి బలం పెరుగుతుంది మనలో సహకారం ఉంటే ప్రతి కుటుంబానికి భరోసా కలుగుతుంది అధ్యక్షుడిగా నేను ముందుండటం మాత్రమే కాదు ప్రతి సభ్యుడితో కలిసి నడవడం, ప్రతి సమస్యలో అండగా నిలవడం, ప్రతి విజయాన్ని అందరితో కలిసి పంచుకోవడం నా లక్ష్యం మీరు నాపై ఉంచి విశ్వాసాన్ని ఎప్పటికీ వమ్ము చేయకుండా, ప్రతి సభ్యుడి కోసం ప్రతి కుటుంబం కోసం మన అసోసియేషన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని మాట ఇస్తున్నాను మన ఐక్యతే మన బలం మన వృత్తి గౌరవమే మన లక్ష్యం సభ్యుల సంక్షేమమే మన బాధ్యత నన్ను అధ్యక్షులుగా ఎన్నుకున్న జాఫర్ గడ్ మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులందరికీ మరోసారి హృదయపూర్వక కృతజ్ఞతలు అలాగే నూతనా కార్యవర్గన్ని ఎన్నుకోవడం జరిగింది.మండల ఉపాధ్యక్షులుగా పాశికంటి విజయ్ నల్లతిగల ప్రసాద్,కార్యదర్శిగా తిప్పరబోయిన కృష్ణా,ప్రధానకార్యదర్శిగా బండి దిలీప్ కుమార్,సహాయకార్యదర్శిగా కాటబోయిన సుమన్,సభ్యులుగా చెగొండ రమేష్, శామల శ్రీనివాస్,నిరటి సాంబరాజు, సాకి వెంకటస్వామి, సంధి శ్రీకాంత్, సాకి లింగస్వామి, సాకి రాహుల్, నర్సింగోజ్ సాంకేత్, ఎన్నుకోవడం జరిగింది.

# ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనమే హత్యకు కారణం

- వృద్ధురాలి హత్య,దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్..
- రూ.1.50 లక్షల గోల్డ్ లోన్, బంగారు బిళ్లలు స్వాధీనం



**ఖమ్మం జిల్లా బ్యూరో,ఆగస్టు 9 (తరంగాలు):** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య, దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం, ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ దారుణానికి పాల్పడినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి వెల్లడించారు. తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు.పోలీసుల వివరాల ప్రకారం.. పిండిప్రోలు గ్రామానికి చెందిన ఐతనబోయిన ప్రశాంత్ (26) చికెన్ షాప్ నిర్వహిస్తున్నాడు. మద్యం సేవించడంతో పాటు ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటుపడి ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. తన చికెన్ షాప్ సమీపంలో నివసించే వృద్ధ దంపతులపై నిఘా పెట్టిన ప్రశాంత్.. వృద్ధురాలు సుగుణ మెడలో తరచూ బంగారు ఆభరణాలు ఉండటాన్ని గమనించి వాటిని దోచుకోవాలని పథకం వేసినట్లు పోలీసులు తెలిపారు.జూలై 17 అర్ధరాత్రి సుగుణ ఇంటికి వెళ్లిన ప్రశాంత్.. ఆమె మెడలోని బంగారు ఆభరణాలను బలవంతంగా లాక్కునేందుకు ప్రయత్నించాడు. వృద్ధురాలు ప్రతిఘటించడంతో తన వెంట తెచ్చుకున్న ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అనంతరం ఆమె మెడలోని బంగారు చైన్, నల్లపూసల చైన్‌కు సంబంధించిన బంగారు బిళ్లలను దోచుకుని అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు.

కేసు నమోదు చేసుకున్న కూసుమంచి సర్కిల్ పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. కూసుమంచి సీఐ సంజీవ్ ఆధ్వర్యంలో ఎస్సై దివ్య, సిబ్బందితో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పరిజ్ఞానం, నిఘా ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

ఈ క్రమంలో ఆదివారం ఉదయం తిరుమలాయపాలెం రోడ్డులో ప్రధాన నిందితుడు ఐతనబోయిన ప్రశాంత్‌తో పాటు అతనికి సహకరించిన మహబూబాబాద్ జిల్లా మర్రిపెడ మండలం బాలినిధర్మారం గ్రామానికి చెందిన సరగండ్ల మహేష్ (20)ను పోలీసులు అరెస్ట్ చేశారు.

హత్య అనంతరం దోచుకున్న బంగారు చైన్‌ను ప్రశాంత్ తన వరుసకు బామ్మర్ది అయిన మహేష్‌కు ఇచ్చినట్లు దర్యాప్తులో తేలింది. మహేష్ ఆ బంగారాన్ని ఖమ్మంలోని ఓ బ్యాంకులో తన పేరుతో తాకట్టు పెట్టి రూ. 1.50 లక్షల గోల్డ్ లోన్ పొందినట్లు పోలీసులు వెల్లడించారు.

నిందితుల నుంచి తొమ్మిది బంగారు బిళ్లలు, గోల్డ్ లోన్‌కు సంబంధించిన పత్రం, రెండు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన సీఐ సంజీవ్, ఎస్సై దివ్య, సిబ్బంది కె. జగదీష్, పి. సంతోష్, జె. నాగరాజు, హరికృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది పూర్ణచందర్ రావు, శ్రీలత, కిషన్, రాంబాబు, తొంట శ్రీనులను ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీపీ తిరుపతిరెడ్డి తెలిపారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదు

- వైద్యం పేరుతో ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు
- గడ్డం వెంకటేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 8 తరంగాలు**

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతూ వైద్యం పేరుతో ప్రజల వద్ద డబ్బులు కాజేస్తూ ప్రజలను జలగల్లా పట్టిపీడిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులపై జిల్లా వైద్యాధికారులు నిఘ పెట్టాలని అలాంటి ఆసుపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.ఆదివారం డివైఎఫ్ఐ వలిగొండ మండల మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ

పాలక ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ వైద్యాన్ని మెరుగుపరచకపోవడం వల్ల అనేకమంది పేద మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని పాలకులు ప్రభుత్వాలు మారుతున్న వైద్యం మాత్రం మారడం లేదని జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల ప్రైవేటు ఆసుపత్రులు పుట్టుకొచ్చి ప్రజల రక్తాన్ని వైద్యం పేరుతో పీల్చుతున్నారని కనీసం మౌలిక సదుపాయాలు కూడా లేకుండా ఆసుపత్రుల నిర్వహణ జరుపుతున్నారని ఇలాంటి ఆసుపత్రులకు అనుమతి ఇవ్వడంలో జిల్లా అధికారుల జోక్యం పెరుగుతుందని జిల్లా అధికారులు నిఘా పెట్టకపోవడం మూలంగా వైద్యం వ్యాపారంగా మారిపోయి ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ఒకపక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ మరోపక్క ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్న డాక్టర్లను గుర్తించి వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగ సమస్యలపై అనేకమార్లు జిల్లా వైద్యాధికారులకు మొరపెట్టుకున్న కనీసం స్పందన లేదని వారు అన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సౌకర్యం లేక గాంధీ ఉస్మానియా లాంటి పెద్ద ఆసుపత్రులకు వెళ్ళవలసిన దుస్థితి ప్రమాదం మరింత తీవ్రతను బట్టి మధ్యలోనే ప్రాణాలు పోతున్న పరిస్థితి దాపురించిందని దీనిపై జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు ఎంపీ మంత్రులు కనీసం దృష్టి పెట్టడం లేదని వారు విమర్శించారు వెంటనే జిల్లా వ్యాప్తంగా వైద్యరంగంపై వైద్యాధికారులు దృష్టి పెట్టి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడిని ఆపాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్ జిల్లా కమిటీ సభ్యులు ఆకుల రాజు మండల అధ్యక్షులు ధ్యానబోయిన యాదగిరి పెద్ద పోయిన భీమరాజు ఆనగంటి గణేష్ గర్దాసు మనోహర్ వీరమల్ల శ్రీకాంత్ పల్సం శ్రీకాంత్ రాపోతు నవీన్ దండు వేణు రాపోలు నవీన్ కళ్లెం మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
- మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి,యువజన వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి
- ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ పిలుపు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 9,తరంగాలు :** యువత శక్తిని జాతీయ నిర్మాణానికి వినియోగించడంతో పాటు, నిరుద్యోగం, విద్య,సామాజిక న్యాయం,ప్రజాస్వామ్య విలువలు, యువత హక్కులపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు నిర్వహించడమే యువజన కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ అన్నారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వాన్ని ప్రశ్నించడం దేశద్రోహం కాదని, ప్రశ్నించడం,నిరసించడం, న్యాయం కోరడం యువత ప్రజాస్వామ్య హక్కులని అన్నారు. దేశంలోని యువత గొంతుకను అణచివేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. హింస, బెదిరింపులు, అణచివేత ద్వారా యువత హక్కులను కాలరాయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం యువత, విద్యార్థులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై తగిన దృష్టి పెట్టడం లేదని సాయికుమార్ విమర్శించారు. నిరుద్యోగం నిర్మూలన, విద్యా రంగం అభివృద్ధి, సామాజిక న్యాయం, యువత హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.“బీజేపీ ముసుగులో ఉన్న ఆర్ ఎస్ ఎస్ భావజాలానికి ఈ దేశ యువత భయపడదు.యువత నిరంతరం ప్రశ్నిస్తుంది.యువతను భయపెట్టలేరు, అణచలేరు, ఆపలేరన్నారు. యువత సమస్యలపై యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరింత చురుగ్గా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయ సమీపంలో దాదాపు 300 మంది ప్రజలకు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సేల్ ఉప అధ్యక్షులు బాలాజీ నాయక్ జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు కొత్త సీతారాములు, శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా జనరల్ సెక్రెటరీ లు కిల్లర్ అనిల్,గంగరాజు,బచ్చులకూర నాగరాజు,గాదెల ఝాన్సీ, బామ్మిడి శ్రీనివాస్,రంగా జనార్ధన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు షాహెల జావిద్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ అంజన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జం బాలగంగాధర్,బానోత్ కోటేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ లు బెల్లంకొండ శరత్, కుక్కల మహేష్, అన్వేష్ గౌడ్, నెల్లూరి ఉపేందర్, బాలరాజ్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయి తేజ, నియోజకవర్గ ఉపాధ్యక్షులు అంబటి ఈశ్వర్, జంగం రాజేష్, నితీష్ కుమార్,కైసర్, ఆకాష్ నాయుడు, సాయి తేజ ఖమ్మం టౌన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, టౌన్ ఉపాధ్యక్షులు సైదన్ రావు,సంపత్ నాయుడు మండల అధ్యక్షులు రామకృష్ణ, నిమ్మల నాగేశ్వరావు,సతీష్,ముత్తారావు, యువజన కాంగ్రెస్ నాయకులు బోడిపూడి రాజా,పంది రాజు,దేవరకొండ రాజీవ్ గాంధీ, సాయి కుమార్, తోట నరేష్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## మృత్యురాలు కుటుంబానికి తుమ్మల నరసయ్య సేవా సమితి ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్ సి ఆగస్టు 9 తరంగాలు** వలిగొండ మండల పరిధిలోని అరూర్ గ్రామానికి చెందిన బత్తిని అంజమ్మ మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి నుండి 5 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిలకమర్రి కనకాచారి, తుమ్మల శ్రీనివాస్, ఆనంద్,సంతోష్ కుమార్, నల్ల రామచంద్రు,పోలేపాక చెన్నయ్య,పసల ఎన్నయ్య,లోతుకుంట రాములు,ఎర్ర నరసింహ, కళ్లెం రాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు ఎన్ని మారిన మారని ఆదివాసి జీవితాలు

- నేటికీ విద్య, వైద్యం, ప్రయాణం లకు దూరంగా ఉన్న ఆదివాసి గ్రామాలు.
- ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు )



**ఇల్లందు ప్రతినిధి ఆగస్టు 9, ( తరంగాలు):** ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద గల అమరజీవి కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి, భీం తో పాటు ఆదివాసీ అమరవీరు లందరికి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సాంబ, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జె. గణేష్ లు మాట్లాడుతూ,ఆదిమ జాతి అయిన ఆదివాసీలు నేటికీ తమ మనుగడ కొరకు దేశంలో బ్రిటిష్ వ్యతిరేక పోరాటం మొదలుకొని నేటి వరకు తమ స్వయంపాలనకై అనేక ఉద్యమాలు , పోరాటాలు వారు నిర్వహిస్తూనే ఉన్నారన్నారు. ప్రపంచవ్యా ప్తంగా ఉన్న ఆదివాసీలు ప్రకృతిని ప్రేమించే వారు అడవినే నమ్ముకుని అడవిలోనే జీవించే వారని,అడవిలోని సహజ సంపదకై బడ పెట్టుబడిదారులు, బహుళ జాతి కంపెనీలు ఆదివాసీలను అడవుల నుండి ఖాళీ చేపిం చ్చే ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైన విధానం కాదని పేర్కొన్నారు.ఆదివాసీల మనుగడకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు.వారి రక్షణ కొరకు ఏర్పడిన చట్టాలను కాపాడాలని, నేటికీ అనేక ఆదివాసి గ్రామాలు విద్య, వైద్యం, ప్రయాణాలకు దూరంగా ఉన్నాయని, ఆదివాసి, గిరిజన పేద ప్రజలకు వీటిని అందుబాటులోకి తేవాలని, వారి అభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన ఐటీడీఏ వారి ఆకలి, కేకలను తీర్చకపోగా నాణ్యమైన విద్యను కూడా అందించలేని దౌర్భాగ్యం, ఇది పాలకుల, ప్రభుత్వాల వైఫల్యం అని తక్షణమే ఆదివాసీల అన్ని రకాల సమస్యలను పరిష్కరించాలని తమ మనుగడ కోసం వారు చేస్తున్న ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్. శ్రీను. రాము. చరణ్.తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుణ్ణి పరామర్శించిన మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 9,(తరంగాలు)** పాలకుర్తి మండలకేంద్రం లో ఇటీవల మరణించిన స్నేహితుడు,పాలకుర్తి మాజీ జడ్పీటీసీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు మాతృమూర్తి పుస్కూరి ప్రమీలమ్మ చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి మాజీ జడ్పీటీసీ మేడిశెట్టి రాములు నివాళులర్పించారు.అధైర్య పడకూడదని స్నేహితుడు శ్రీనివాస్ రావు కు ధైర్యం చెప్పారు.రాములు వెంట మరో స్నేహితుడు హైద్రాబాద్ నివాసి శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

# ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు అవసరం





- 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- అడవినే అమ్మగా పకృతినే ప్రాణంగా భావించే నేల పుత్రులు ఆదివాసీలు
- ఇల్లందులో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు

**ఇల్లందు ప్రతినిధి, ఆగస్టు 9 (తరంగాలు):** ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఐక్య ఉద్యమాలు అవసరమని, 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి నాయకుడు డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని సంజయ్‌నగర్, బాలాజీనగర్, కరెంట్ ఆఫీస్ కూడలి ప్రాంతాల్లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పొడుగు రాంబాబు, సూర్మపాక హనుమంత్, చీమల మల్లేష్, గొగ్గెల రామస్వామి, ఈసం నరసింహారావు, జార కృష్ణ ఆధ్వర్యంలో, పూనెం కోటయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది.ముందుగా అమరవీరుడు కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఈసం నరసింహారావు చేతుల మీదుగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గొగ్గెల రామస్వామి మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఆదివాసీలపై గిరిజనేతరుల పెత్తనం రోజురోజుకూ పెరుగుతోందని ఆరోపించారు. ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి, సంప్రదాయాలను విచ్ఛిన్నం చేసే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు.ఆదివాసీల తరఫున మాట్లాడాల్సిన కొందరు నాయకులు తమ రాజకీయ పార్టీల జెండాలను మోస్తున్నారే తప్ప, ఆదివాసీల హక్కుల కోసం గళం విప్పేవారు కరువయ్యారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నిజమైన ఆదివాసీ పరిపాలన సాగాలంటే 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆదివాసీల హక్కులు, చట్టాల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాల ప్రయోజనాల కోసం ప్రతి ఆదివాసీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్య, అభివృద్ధి కోసం రాబోయే రోజుల్లో మరింత బలమైన ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో ఊకే నాగేష్, వాసం రాములమ్మ, ముక్తి వెంకటేశ్వర్లు, సూర్ణపాక ప్రభాకర్, పూనెం రమేష్, పూనెం సురేష్, పూనెం సాగర్, శ్రీకాంత్, ఎట్టి వీరభద్రం, కుంజ కృష్ణ, చీమల వెంకటేశ్వర్లు తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మైలారంలో కంప్రెషర్ పంప్ ప్రారంభం

- గ్రామీణులకు ఉపయోగకరంగా గాలి పంప్ ఏర్పాటు
- ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, ఆగస్టు 9 (తరంగాలు):** రాయపర్తి మండలం మైలారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ గాడిపెల్లి ఎల్లయ్య తన సైకిల్ షాప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్రెషర్ పంప్ (గాలి పంప్)ను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.గ్రామీణ ప్రాంతాల్లో సైకిల్ వినియోగదారులకు ఈ గాలి పంప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానికంగా సౌకర్యాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి -జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్






**నల్గొండ, ఆగస్టు9, తరంగాలు :** రాష్ట్ర ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ విజయ్ విహార్ ఆవరణలో కృష్ణా నది ఒడ్డున నిర్వహిస్తున్న వరుణ యాగానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి మరోసారి వరుణ యాగం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముందుగా బీసీ సంక్షేమ హాస్టల్ ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ ను పరిశీలించారు. అనంతరం విజయ విహార్ వెనుక వైపున కృష్ణ నది ఒడ్డున ఏర్పాటు చేసిన వరుణ యాగం యాగశాల, హోమ గుండాలు, వరుణ యాగం నిర్వహించేందుకు హాజరవుతున్న 108 మంది రుత్వికులకు అవసరమైన ఆసనాలు, యాగాన్ని నిర్వహించేందుకు అవసరమైన సామాగ్రి ,పగోడాలు , బ్యారికేడ్ బందోబస్తు, ఎల్ఈడి స్క్రీన్లు ,పబ్లిక్ అడ్రస్ సిస్టం అన్నింటిని పరిశీలించారు. యాగం సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం వరుణ యాగాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ యాగం

న ో వ ం ఎా ం ొ ం

తెల్లవారుజామున ఉదయం 4 గంటలకు ప్రారంభమవుతుందని, సాయంత్రం 3 గంటల 20 నిమిషాలకు పూర్తి కానుందని చెప్పారు. వరుణ యాగం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, మాత్రులు, ప్రజాప్రతినిధులు ,అధికారులు హాజరుకానున్న దృష్ట్యా అవసరమైన అన్ని ఏర్పాట్లతో పాటు, బందోబస్తు, అన్ని శాఖల ద్వారా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు. వరుణ యాగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, ప్రజలు వరుణ యాగాన్ని వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా ఏర్పాటు చేశామని, అంతేకాక విజయ విహార్ ఆవరణలోనే ప్రవచనాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు . వరుణ యాగం ఏర్పాట్లను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీయడమే కాకుండా, ప్రత్యక్షంగా ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలను చేశారు.

జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాక సందర్భంగా అవసరమైన పోలీస్ బందోబస్తు, భద్రత లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలన్ని తీసుకోవాలని, పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం వరుణ యాగం సందర్భంగా విజయ విహార్ కు వచ్చే ప్రతి ఒక్కరికి ప్రవేశ పాసు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, పాస్ ఉన్నవారిని మాత్రమే లోపలికి అనుమతించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర దేవాదాయ కమిషనర్ హనుమంతరావు వరుణ యాగం ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్ డి ఓ రమణారెడ్డి ,రెవెన్యూ ,పోలీస్ అధికారులు, ఇతర అధికారులు ఉన్నారు. వరుణయాగం సందర్భంగా వరుణ యాగం నిర్వహించే యాగశాల ప్రాంగణంలో మంత్రులు ,పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు తిలకించేందుకు ఏర్పాట్లను చేయడం జరిగింది. అంతేకాక ఇక్కడ ఎల్ఈడీ స్క్రీన్లు సైతం ఏర్పాటు చేశారు. అలాగే విజయ్ విహార్ ప్రాంగణంలోని ముందువైపున ప్రవచనాలు వినిపించేందుకు ప్రవచనశాల ఏర్పాటు చేయగా, సాధారణ ప్రజల కోసం గ్యాలరీ, మీడియా గ్యాలరీలు ఏర్పాటు చేయడం జరిగింది. వరుణ యాగం నిర్వహించే క్రతువు మొత్తం తిలకించే విధంగా విజయ విహార్ ప్రాంగణం మొత్తం ఎల్ఈడీలతో అందరికీ అగుపించేలా జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసింది. జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

## దివంగత చిందు యక్షగాన కళాకారుడి కుటుంబానికి పత్రికా మిత్రుల పరామర్శ,ఆర్థిక సాయం



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఆగస్టు 9,(తరంగాలు)** అంతర్జాతీయ చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సైదులు అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందారు. ఆయన దశదినకర్మ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు కుమారుడు, మండల పత్రిక విలేఖరి గడ్డం కరుణాకర్‌ను తోటి పత్రికా మిత్రులు పరామర్శించి,ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా పత్రికా మిత్రులు మాట్లాడుతూ కష్టకాలంలో తమ మిత్రుడు గడ్డం కరుణాకర్‌కు అండగా ఉంటామని,కుటుంబానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముదురుకోళ్ల నాగరాజు,గౌరవ అధ్యక్షుడు కొల్లూరి నాగరాజ,నాగుల రాజు,రంజిత్,కరిమిళ్ళ దుర్గారావు, మహమ్మద్ రఫీ,నాగపురి రాజా గౌడ్, అనుముల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను కాపాడే నిజమైన దేవుళ్ళు వైద్యులు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 9,తరంగాలు :** ప్రాణాలను కాపాడే నిజమైన దేవుళ్ళు వైద్యులు అని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.తెలంగాణ ఆస్పత్రులు మరియు నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అరెపల్లిలోని వజ్ర గార్డెన్ లో నిర్వహిస్తున్న 11వ రాష్ట్ర మహాసభలకు ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతనగా ఎన్నికైన అసోసియేషన్ చైర్మెన్ డా.ప్రవీణ్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.వైద్యుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.మారుమూల ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని వైద్యులను సూచించారు.అనంతరం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హాస్పిటల్స్ అండ్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ సభ్యులు,వైద్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# గజవెల్లి భుజంగం మరణం యక్షగాన చిందు కళకు తీరని లోటు

### కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం



**ఐనవోలు, ఆగస్టు 9 (తరంగాలు):**గజవెల్లి భుజంగం మరణం యక్షగాన చిందు కళకు తీరని లోటు అని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం అన్నారు.ఐనవోలు మండలం పంథిని గ్రామానికి చెందిన సీనియర్ యక్షగాన చిందు కళాకారుడు గజవెల్లి భుజంగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.భుజంగం స్వగృహానికి వెళ్లిన ఈగ మల్లేశం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యక్షగాన చిందు కళను ప్రజల్లోకి



తీసుకెళ్లడంలో భుజంగం చేసిన సేవలు చిరస్మరణీయమని ఈగ మల్లేశం పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జన్ను రాములు, గజవెల్లి ప్రభాకర్, కుటుంబ సభ్యులు గజవెల్లి అమరేందర్, గజవెల్లి శ్రీశైలం, గజవెల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్ట్ బత్తుల సత్యం కు పరామర్శవరంగల్ పట్టణంలోని శివనగర్ కు చెందిన ఆంధ్రప్రభ జర్నలిస్ట్ బత్తుల సత్యం తల్లి బత్తుల ప్రమీల ఇటీవల మృతి చెందగా కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం వారి స్వగృహానికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలేపాక నరేందర్, కొత్తపల్లి శ్రీనివాస్, వాళ్లలా ప్రసాద్, నారేడుపాక హరికృష్ణ, తౌటమ్ రమేష్, టి. వేణు, వాడిక రాజేందర్, జన్ను రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లకు దరఖాస్తులు ఆహ్వానం

- అర్హులైన పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి

**వర్ధన్నపేట ప్రతినిధి, ఆగస్టు 9,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పథకంలో భాగంగా కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన పట్టణ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి కోరారు.కొత్తగా మంజూరు చేయనున్న పింఛన్లలో వితంతు పింఛన్, ఒంటరి మహిళా పింఛన్, వికలాంగుల పింఛన్, గీత కార్మికుల పింఛన్, చేనేత కార్మికుల పింఛన్, ఫైలేరియా పింఛన్, డయాలసిస్ పింఛన్ తదితర పింఛన్లు ఉన్నాయని తెలిపారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన పట్టణ ప్రజలు తమ దరఖాస్తులను వర్ధన్నపేట మున్సిపల్ కార్యాలయంలో లేదా సంబంధిత వార్డు అధికారులకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు.అర్హత కలిగిన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్లు మంజూరయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి తెలిపారు.

## పాలకుల నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయాలి
- ఎంసిపిఐ(యు) జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 9,తరంగాలు :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నియంతృత్వ విధానాలను నిరసిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను నిర్మించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ నర్ర ప్రతాప్ అధ్యక్షతన వరంగల్ లోని జిల్లా పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ నిరుద్యోగాన్ని ఆత్మహత్యలను పేదరికాన్ని పెంచి పోషిస్తున్నదని ఈ క్రమంలో కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు విదేశీయులకు అనుకూలంగా విధానాలను రూపొందించి అమెరికా లాంటి దేశాలకు దాసోహం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను నియంత్రించడంలో విఫలం చెందిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెడుతున్న అప్పుల భారం పెరుగుతుందే తప్ప ప్రజలకు కనీస అవసరాలు మెరుగు పడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడికక్కడ ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలకు వ్యతిరేకంగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 8న జైలు భరో ఆందోళనలను, ఆగస్టు 16న జరిగే జిల్లా ఏకికరణ నిర్మాణ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబా బాబురావు వంగల రాగసుధ మాలోతు సాగర్ ముక్కెర రామస్వామి సుంచు జగదీశ్వర్ కనకం సంధ్య నాగెల్లి కొమురయ్య సింగతీ మల్లికార్జున్ జిల్లా నాయకులు గణిపాక ఓదెలు కేశెట్టి సదానందం ఎగ్గని మల్లికార్జున్ మాలి ప్రభాకర్ అప్పనపు నరసయ్య ఐతం నాగేష్ ఆలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీల ఏర్పాటుపై కాంగ్రెస్ సమీక్ష





- కార్యకర్తల అభిప్రాయాల సేకరణ.. ఆశావహుల పేర్ల నమోదు
- కష్టపడే కార్యకర్తలకు ప్రాధాన్యత
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్

ఐనవోలు, ఆగస్టు 9:ఐనవోలు మండలంలోని గ్రామ కమిటీల ఏర్పాటు సందడిగా మారింది.ఐనవోలు మండలంలోని పెరుమాండ్లగూడెం, నందనం,రాంనగర్, ఉడుతగూడెం, లింగమోరుగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియపై ఆదివారం సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కమిటీల నిర్మాణం తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు కమిటీ ఇన్‌చార్జుల సమక్షంలో ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించారు. గ్రామ కమిటీ అధ్యక్ష పదవులతో పాటు వివిధ బాధ్యతలకు ఆసక్తి చూపుతున్న ఆశావహుల పేర్లను నమోదు చేశారు.గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు మోహన్ గౌడ్ తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ అధిష్టానం తుది నిర్ణయం మేరకు కమిటీల ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామని పేర్కొన్నారు.సమావేశాల్లో ఆయా గ్రామాల సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- బూత్,శక్తి కేంద్రాలను బలోపేతం చేయాలి
- రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డా.వన్నాల వెంకటరమణ



**వరంగల్ ప్రతినిధి , ఆగస్టు 9 (తరంగాలు):** బూత్, శక్తి కేంద్రాల స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసి,కార్పొరేషన్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గిర్మాజీపేట మండల ప్రభారి,రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డా.వన్నాల వెంకటరమణకార్యకర్తలకు సూచించారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వరంగల్‌లోని గిర్మాజీపేట మండల కేంద్రంలో రాబోయే వరంగల్ మహానగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికల సన్నద్ధతపై బూత్, శక్తి కేంద్రాల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గిర్మాజీపేట మండల ప్రభారి, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి డా. వన్నాల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 24,25,26,28 డివిజన్ల పరిధిలోని బూత్ నాయకులు, శక్తి కేంద్రాల నాయకులతో ఎన్నికల సన్నద్ధత, పార్టీ సంస్థాగత బలోపేతం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డా. వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ.. బూత్‌లు, శక్తి కేంద్రాల ఏర్పాటును పూర్తి చేసి,రాబోయే కార్పొరేషన్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, గిర్మాజీపేట మండల ఇన్‌చార్జి రామ్ భూపాల్ గౌడ్, మండల నాయకులు, బూత్ మరియు శక్తి కేంద్రాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఈగ మల్లేశం





వర్ధన్నపేట ప్రతినిధి , ఆగస్టు 9, తరంగాలు : గుండెపోటుతో మృతి చెందిన సట్ల యాదగిరి గౌడ్ కుటుంబాన్ని కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన సట్ల యాదగిరి గౌడ్ ఇటీవల గుండెపోటు తో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా యాదగిరి గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఈగ మల్లేశం, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి,మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు అడుప రాజు, ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మెట సూర్యనారాయణ, సట్ల సదానందం,చిర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## పిల్లలకు చెవులు, ముక్కు కుట్టిస్తున్నారా? ఈ జాగ్రత్తలు పాటించండి




మన దేశంలో పిల్లలకు చెవులు, ముక్కు కుట్టించడం ఒక సంప్రదాయంగా కొనసాగుతోంది. అయితే పిల్లలకు ఏ వయసులో చెవులు, ముక్కు కుట్టించాలి అనే విషయంలో చాలామందికి సందేహాలు ఉంటాయి. ఈ విషయంలో వైద్యులు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు సూచిస్తున్నారు. వైద్యుల అభిప్రాయం ప్రకారం.. సరైన పరిశుభ్రత, భద్రతా చర్యలు పాటిస్తూ చెవులు కుట్టిస్తే వయసు ఒక్కటే పెద్ద సమస్య కాదు. అయితే పిల్లలు తమ చెవులు లేదా ముక్కుకు అయిన గాయాన్ని స్వయంగా శుభ్రంగా ఉంచుకుని జాగ్రత్తగా చూసుకునే వయసు వచ్చే వరకు వేచి ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. కుటుంబ సంప్రదాయం లేదా సాంస్కృతిక కారణాల వల్ల కొంతమంది పిల్లలకి పుట్టిన 6 నెలల్లోనే చెవులు కుట్టిస్తారు. కానీ, ఇది అంత మంచిది కాదు. నవజాత శిశువుల్లో రోగనిరోధక శక్తి ఇంకా పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో, మరీ చిన్న వయసులో చెవులు కుట్టిస్తే ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉండవచ్చు. బిడ్డకు ఒక సంవత్సరం వయస్సు వచ్చే వరకు ఆగడం సురక్షితం.

### చెవులు కుట్టించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఏ వయసులో చెవులు కుట్టించినా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. శుభ్రమైన, క్రిమిరహిత పరికరాలను ఉపయోగించే శిక్షణ పొందిన నిపుణుడితోనే చెవులు కుట్టించుకోవాలి. ప్రస్తుతం చాలా చోట్ల చెవులు కుట్టించేందుకు పియర్సింగ్ గన్‌లను ఉపయోగిస్తున్నారు. అయితే ఇన్ఫెక్షన్, మచ్చలు వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించేందుకు గన్ కంటే శుభ్రమైన సూదితో కుట్టించడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. కుట్టించిన తర్వాత ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచడం చాలా ముఖ్యం. చేతులు శుభ్రంగా కడుక్కోకుండా చెవులు లేదా కుట్టించిన ప్రాంతాన్ని తాకకూడదు. ఎర్రగా మారడం, వాపు, నొప్పి, చీము రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలి.

### ముక్కు కుట్టించుకోవడంపై వైద్యుల సూచనలు

చెవులు కుట్టించుకునేటప్పుడు తీసుకునే జాగ్రత్తలే ముక్కు కుట్టించుకునేటప్పుడు కూడా పాటించాలి. భారతీయ సంస్కృతిలో ముక్కు కుట్టించుకోవడం చాలా కాలంగా ఉన్న సంప్రదాయం. అయితే దీనిని పరిశుభ్రమైన, సురక్షితమైన ప్రదేశంలో శిక్షణ పొందిన నిపుణుడి చేత మాత్రమే చేయించుకోవాలి. పిల్లల ముక్కు చాలా సున్నితంగా ఉంటుంది. అంతేకాకుండా చిన్న పిల్లలు తరచూ ముక్కును చేతులతో తాకుతుంటారు. దీంతో కుట్టించిన ప్రాంతానికి ఇన్ఫెక్షన్ సోకే అవకాశం పెరగవచ్చు. అందుకే పిల్లలు కొంత పెద్దయ్యాక, తమ పరిశుభ్రతను తామే పాటించగలిగే వయసు వచ్చిన తర్వాత ముక్కు కుట్టించుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు.పిల్లలకు ముక్కు కుట్టించడానికి 12 నుంచి 15 సంవత్సరాల వయస్సు (టీనేజ్ ప్రారంభం) అత్యంత అనుకూలమని నిపుణులు చెబుతున్నారు.

## ప్రొటీన్ లోపం ఉంటే జుట్టు రాలుతుందా?

ఇటీవలి కాలంలో యువతలో కూడా జుట్టు రాలడం సమస్య ఎక్కువవుతోంది. దీనికి ఒత్తిడి, కాలుష్యం లేదా జుట్టును సరిగ్గా సంరక్షించకపోవడమే కారణమని చాలామంది భావిస్తారు. అయితే శరీరంలో ప్రొటీన్ లోపం కూడా జుట్టు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే జుట్టు రాలడానికి ప్రతిసారీ ప్రొటీన్ లోపమే కారణం కాదు. ప్రొటీన్‌కు, జుట్టుకు ఉన్న సంబంధం ఏమిటి? ఏ లక్షణాలు కనిపిస్తే వైద్యులని సంప్రదించాలో ఇప్పుడు తెలుసుకుందాం.. జుట్టు ప్రధానంగా కెరాటిన్ అనే ప్రొటీన్‌తో తయారవుతుంది. శరీరానికి తగినంత ప్రొటీన్ అందకపోతే, శరీరం ముందుగా గుండె, మెదడు, కాలేయం వంటి ముఖ్యమైన అవయవాలకు అవసరమైన పోషకాలను అందించడానికి ప్రాధాన్యం ఇస్తుంది. దీంతో జుట్టు పెరుగుదల మందగించి, జుట్టు ఎక్కువగా రాలే అవకాశం ఉంటుంది.

### ప్రొటీన్ లోపం ఉంటే జుట్టు రాలుతుందా?

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. దీర్ఘకాలంగా ప్రొటీన్ లోపం ఉంటే జుట్టు పెరుగుదల తగ్గవచ్చు. అయితే ప్రొటీన్ లోపం ఉన్న ప్రతి ఒక్కరికీ జుట్టు రాలుతుందని చెప్పలేం. జుట్టు రాలడానికి ఇతర ప్రధాన కారణాలు: ఒత్తిడి, హార్మోన్లలో మార్పులు, థైరాయిడ్ సమస్యలు, ఇనుము లోపం, విటమిన్ డి, బి12 లోపం, కొన్ని మందుల దుష్ప్రభావాలు, వంశపారంపర్య కారణాలు, ఆటో ఇమ్యూన్ వ్యాధులు. ఈ కారణాల వల్ల జుట్టు రాలడం నిరంతరంగా కొనసాగుతుంటే సొంతంగా మందులు వాడకుండా వైద్యులను సంప్రదించడం మంచిది.

### ప్రొటీన్ లోపం లక్షణాలు

శరీరంలో ప్రొటీన్ లోపం ఉంటే కొన్ని లక్షణాలు కనిపించవచ్చు. తరచుగా జుట్టు రాలడం, కండరాల బలహీనత, త్వరగా అలసిపోవడం, గాయాలు నెమ్మదిగా మానడం, శరీరంలో వాపు రావడం, తరచుగా ఇన్ఫెక్షన్లు రావడం, గోళ్లు బలహీనపడటం, చర్మం పొడిబారడం.

# ఆదర్శ ముత్తోజిపేటే లక్ష్యం

- అన్ని వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణం
- ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఎమ్మెల్యే దొంతి ముందడుగు
- బోనాల పండుగ నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు ప్రారంభం
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో పనులు ప్రారంభించిన రాష్ట్ర యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పడిదల నవీన్‌కుమార్



**నర్సంపేట, ఆగస్టు 9,తరంగాలు** :ఆదర్శ ముత్తోజిపేటే లక్ష్యమని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇచ్చినా హామీ మేరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించినట్లు రాష్ట్ర యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పడిదల నవీన్‌కుమార్ తెలిపారు.నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 2వ డివిజన్ ముత్తోజిపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 2వ డివిజన్ కౌన్సిలర్ కాంపెల్లి వీణ--విజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ పనులకు శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర యువ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త పడిదల నవీన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఎన్నికల ప్రచార సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని నవీన్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ, బోనాల పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజలకు రాకపోకల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను, స్థానిక నాయకులను ఆదేశించినట్లు అయన తెలిపారు.ఎమ్మెల్యే సూచనల మేరకు 365:8 జాతీయ రహదారి నుంచి ముత్తోజిపేట గ్రామదేవత శ్రీ పోచమ్మ తల్లి ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు.రాబోయే రోజుల్లో ముత్తోజిపేటలోని అన్ని వార్డుల్లోనూ పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి, ముత్తోజిపేటను ఆదర్శ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని నవీన్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాధికారంతోనే గిరిజనులకు సాధికారత



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : దేశంలోని గిరిజనులకు రాజ్యాధికారంతోనే సాధికారత లభిస్తుందని పలువురు వక్తలు స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి , వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అంతకుముందు గిరిజన జాతి జెండాను ఆవిష్కరించారు.తొలుత రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్ల రాజన్న మాట్లాడుతూ పాలకుల విధానాల వల్ల గిరిజన జాతి తమ అస్తిత్వాన్ని కోల్పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మైదాన ప్రాంత గిరిజనులకు ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు మధ్య పాలకులు పెంచుతున్న వైశ్యమాలు వారి సాధికారతకు అడ్డంకిగా నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అవరోధాలను దాటుకొని బహుజనులంతా రాజ్యాధికార దిశగా తమ ఉద్యమాలను, పోరాటాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అందుకు కులం గోడలను బద్దలు చేయాలని సూచిస్తూ రాజ్యాధికారమే గిరిజనులకు సాధికారత కల్పిస్తుందన్నారు. రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పటేల్ వనజ మాట్లాడుతూ గిరిజనుల రక్షణకు ఏర్పాటుచేసిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. చిత్తశుద్ధితో ఆ చట్టాలను అమలు చేస్తే గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు వారి ఆస్తిత్వం మనుగడలో ఉంటాయన్నారు. కేవలం రాజ్యాధికారం మాత్రమే గిరిజనులకు సాధికారత కల్పిస్తుందన్నారు. ఈ దిశగా బహుజనలంతా సంఘటితంగా కదలి రాజ్యాధికారం కైవసం చేసుకునే విధంగా ఉద్యమాలు, పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. అధ్యక్షత వహించిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ గిరిజనులు రాజకీయాలక అతీతంగా తమ సమస్యలను పరిష్కరించుకుంటూ రాజ్యాధికారం కోసం ఒక ఎజెండా ప్రకారం పని చేయాలని అన్నారు. వీరానారీమణుల ఆశయ సాధన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ చరిత్రలో మహిళల భాగస్వామ్యం లేని ఏ పోరాటం ఉద్యమం లేదని, గిరిజనుల రాజ్యాధికార ఉద్యమాలలో, పోరాటాలలో మహిళలకు ప్రాధాన్యత సముచిత ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర ఎలాంటిదో గుర్తుంచుకోవాలన్నారు. బహుజన చేసిన నాయకులు సంజీవరావు , దాసరి శ్రీను , ఎలమందల జగదీష్, వీరన్న నాయక్ లు ప్రసంగించగా రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్వర్ణక్క, విజయలక్ష్మి, శ్రీనివాస్, నాయకులు విశ్వనాథం గౌడ్ , వినయ్, నాగేశ్వరరావు, సోమన్న, వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు సరోజిని , నాగమణి, జ్యోతి, కళావతి, బుజ్జి,,త్రివేణి, ఉష , లక్ష్మి, దేవి, సుజాత, లలిత, కవిత, ఈ రమ్మ,బహుజన చేసిన నాయకులు అనిల్ నాయక్, వీరన్న నాయక్, నాగేంద్ర నాయక్, నెహ్రూ, సురభి, శ్రీనివాస నాయక్ , కేశవ్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నడుము చుట్టుకొలత అధికంగా ఉండే మహిళలకు గుండె పోటు ప్రమాదం ఎక్కువ.. అధ్యయనంలో వెల్లడి..

ఊబకాయం గుండె సంబంధిత అనేక సమస్యలకు కారణమవుతుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. అయితే శరీరంలో కొవ్వు ఏ ప్రాంతంలో ఎక్కువగా పేరుకుపోతుందన్న విషయం కూడా గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ముఖ్యంగా నడుము, తుంటి చుట్టుకొలత ఎక్కువగా ఉన్న మహిళల్లో గుండెపోటు వచ్చే ప్రమాదం అధికంగా ఉండే అవకాశాలు ఉంటాయని పరిశోధకులు గుర్తించారు. ఈ అధ్యయనం కోసం ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్‌కు చెందిన 4,79,610 మంది ఆరోగ్య సమాచారాన్ని పరిశీలించారు. అధ్యయనం ప్రారంభంలో వారి వయస్సు 40 నుంచి 69 సంవత్సరాల మధ్య ఉండగా, సగటు వయస్సు 56 సంవత్సరాలుగా ఉంది. పాల్గొన్నవారిలో ఎక్కువ మంది అధిక బరువుతో ఉన్నప్పటికీ, అప్పటివరకు వారికి గుండె జబ్బుల చరిత్ర లేదు. సగటున ఏడేళ్ల పాటు వారిని పరిశీలించగా, 5,710 మంది గుండెపోటుకు గురైనట్లు గుర్తించారు.

### నడుము చుట్టుకొలత ఎక్కువగా ఉంటే..

నడుము చుట్టుకొలత అసాధారణంగా ఎక్కువగా ఉన్న మహిళల్లో గుండెపోటు ప్రమాదం మరింత ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనంలో తేలింది. అలాగే నడుము-తుంటి నిష్పత్తి ఎక్కువగా ఉన్న మహిళలు కూడా అధిక ప్రమాదంలో ఉన్నట్లు గుర్తించారు. పురుషుల్లోనూ పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుపోయే యాపిల్ షేప్ శరీరాకృతి కనిపించినప్పటికీ, ఇదే తరహా శరీరాకృతి ఉన్న మహిళలతో పోలిస్తే గుండెపోటు ప్రమాదం మహిళల్లో ఎక్కువగా ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ఊబకాయం గుండె జబ్బులకు ఒక ముఖ్యమైన ప్రమాద కారకమన్న విషయం ఇప్పటికే తెలిసిందే. అయితే శరీరంలోని వివిధ భాగాల్లో కొవ్వు పేరుకుపోయే విధానం గుండె ఆరోగ్యంపై చూపే ప్రభావాన్ని ఈ అధ్యయనం మరింత స్పష్టంగా చూపించింది. ముఖ్యంగా పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వు ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెప్పారు.

సంపాదకీయం

# మరుగున పడుతున్న చేతివృత్తులు

- ఉపాధికి ఒకప్పుడు ఆధారం
- యంత్రాల పోటీలో వెనుకబడిన కళలు
- తరతరాల వారసత్వానికి ముప్పు
- పరిరక్షణకు సమష్టి కృషి అవసరం

**డెస్క్, ఆగస్టు 09తరంగాలు ( ప్రతినిధి)**: భారతీయ సమాజ నిర్మాణంలో చేతివృత్తులకు విశిష్ట స్థానం ఉంది. కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చేనేత కార్మికులు, బుట్టల అల్లేవారు, స్వర్ణకారులు, కంసాలీలు వంటి అనేక వర్గాలు తమ సంప్రదాయ వృత్తులతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాదిగా నిలిచాయి. ఒకప్పుడు ప్రతి గ్రామం స్వయం సమృద్ధిగా ఉండటానికి ఈ వృత్తిదారులే ప్రధాన కారణం. ప్రజల రోజువారీ అవసరాల నుంచి వ్యవసాయ పనిముట్ల వరకు అన్నింటినీ వారు అందించేవారు. అయితే కాలక్రమేణా పరిస్థితులు మారడంతో ఈ చేతివృత్తులు క్రమంగా మరుగున పడుతున్నాయి. సాంకేతిక అభివృద్ధి, యాంత్రీకరణ, భారీ ఉత్పత్తి విధానాలు చేతివృత్తులపై తీవ్ర ప్రభావం చూపాయి. యంత్రాలతో తక్కువ సమయంలో అధిక ఉత్పత్తి సాధ్యమవుతుండటంతో సంప్రదాయ కళాకారులు పోటీని తట్టుకోలేకపోతున్నారు. కర్మాగారాల్లో తయారయ్యే వస్తువులు తక్కువ ధరలకు అందుబాటులోకి రావడం కూడా వారి ఉపాధిని దెబ్బతీసింది. ఫలితంగా అనేక కుటుంబాలు తమ పూర్వీకుల వృత్తులను విడిచిపెట్టి ఇతర పనుల వైపు మళ్లాల్సి వస్తోంది.

చేనేత రంగం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పవచ్చు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉన్న ఈ రంగం నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. ముడి పదార్థాల ధరలు పెరగడం, మార్కెట్‌లో పోటీ అధికమవడం, మధ్యవర్తుల ఆధిపత్యం వంటి కారణాల వల్ల చేనేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నారు. సంప్రదాయ నైపుణ్యంతో తయారయ్యే వస్త్రాలకు తగిన ప్రోత్సాహం లేకపోవడం కూడా పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. కుమ్మరి వృత్తి పరిస్థితి కూడా అంతే ఆందోళనకరంగా ఉంది. మట్టి పాత్రలు, కుండలు, గృహోపకరణాలకు ఒకప్పుడు మంచి డిమాండ్ ఉండేది. ఇప్పుడు వాటి స్థానంలో ప్లాస్టిక్, ఉక్కు, ఇతర ఆధునిక వస్తువులు వచ్చాయి. పర్యావరణానికి మేలు చేసే మట్టి ఉత్పత్తుల వినియోగం తగ్గిపోవడంతో ఈ వృత్తిపై ఆధారపడిన కుటుంబాల ఆదాయం క్షీణిస్తోంది. ఇదే పరిస్థితి అనేక ఇతర చేతివృత్తులలో కూడా కనిపిస్తోంది.

చేతివృత్తులు కేవలం ఉపాధి మార్గాలు మాత్రమే కావు. అవి భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళాత్మకతకు ప్రతీకలు. తరతరాలుగా సంక్రమించిన నైపుణ్యం, సృజనాత్మకత, స్థానిక ప్రత్యేకత ఈ వృత్తుల్లో ప్రతిఫలిస్తాయి. ఒక వృత్తి కనుమరుగైతే కేవలం ఉపాధి అవకాశమే కాదు, దానితో ముడిపడిన సాంస్కృతిక వారసత్వం కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. అందువల్ల చేతివృత్తుల పరిరక్షణను సంస్కృతి సంరక్షణలో భాగంగా చూడాల్సిన అవసరం ఉంది. నేటి యువతలో సంప్రదాయ వృత్తుల పట్ల ఆసక్తి తగ్గిపోవడం మరో ప్రధాన సమస్య. తగిన ఆదాయం లేకపోవడం, సామాజిక గుర్తింపు తగ్గిపోవడం, ఆధునిక ఉద్యోగాల ఆకర్షణ వంటి కారణాలతో యువత ఇతర రంగాల వైపు మొగ్గు చూపుతోంది. దీంతో అనేక కళలు వారసులను కోల్పోతున్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో కొన్ని చేతివృత్తులు పూర్తిగా అంతరించిపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ప్రభుత్వాలు ఈ రంగాల అభివృద్ధికి పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ వాటి ఫలితాలు ఆశించిన స్థాయిలో కనిపించడం లేదు. రుణ సదుపాయాలు, శిక్షణ కార్యక్రమాలు, మార్కెటింగ్ అవకాశాలు, ప్రదర్శనలు వంటి చర్యలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది. చేతివృత్తుల ఉత్పత్తులకు స్థిరమైన మార్కెట్‌ను కల్పించడంతో పాటు ఆధునిక అవసరాలకు అనుగుణంగా కొత్త రూపకల్పనలను ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే ఈ రంగాలు పోటీలో నిలదొక్కుకోగలవు. డిజిటల్ యుగంలో చేతివృత్తులకు కొత్త అవకాశాలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి. అంతర్జాల వేదికల ద్వారా దేశ విదేశాల్లోని వినియోగదారులను చేరుకునే అవకాశం ఉంది. సామాజిక మాధ్యమాలు, వాణిజ్య వేదికలను సమర్థంగా వినియోగించగలిగితే సంప్రదాయ కళలకు కొత్త మార్కెట్లు లభించవచ్చు. ఇందుకు అవసరమైన శిక్షణ, సాంకేతిక సహకారాన్ని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అందించాల్సిన అవసరం ఉంది.

ప్రజలు కూడా చేతివృత్తుల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను గుర్తించాలి. స్థానిక కళాకారులు తయారుచేసే వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా వారికి ఆర్థిక బలం చేకూరుతుంది. పండుగలు, శుభకార్యాలు, గృహావసరాల కోసం స్థానిక ఉత్పత్తులను ప్రాధాన్యంగా ఎంచుకోవడం చేతివృత్తులకు ఊతమిస్తుంది. స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెరిగితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుంది. మరుగున పడుతున్న చేతివృత్తులను కాపాడుకోవడం కాలానుగుణ అవసరంగా మారింది. ఇవి కేవలం కొన్ని కుటుంబాల జీవనాధారం మాత్రమే కాదు, దేశ సాంస్కృతిక సంపదకు జీవం పోసే కళలు. ప్రభుత్వం, సమాజం, వినియోగదారులు, యువత కలిసి కృషి చేసినప్పుడే ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించగలం. చేతివృత్తులు బతికితేనే గ్రామీణ సంస్కృతి బతుకుతుంది. వాటి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన సమయం ఆసన్నమైంది.

# యువతే కాంగ్రెస్‌కు వెన్నెముక ప్రజల్లోకి దూసుకెళ్లాలి





- యూత్ కాంగ్రెస్‌ను బలోపేతం చేసి..రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యం
- విద్య, ఉపాధి,యువత హక్కుల కోసం నిరంతర పోరాటం
- హన్మకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్

**హన్మకొండ ప్రతినిధి, ఆగస్టు 9,తరంగాలు** :యువతే కాంగ్రెస్‌కు వెన్నెముక అని హన్మకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ అన్నారు.యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని హన్మకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హన్మకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా దిలీప్ రాజ్ మాట్లాడుతూ.. 1960 ఆగస్టు 9న ఏర్పడిన యువజన కాంగ్రెస్, నాటి ఇందిరాగాంధీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని ప్రజల్లోకి, బూత్ స్థాయి వరకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. నేటి యువత కూడా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఎంతో మంది నాయకులను దేశానికి అందించిన ఘనత యూత్ కాంగ్రెస్‌కు దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలపై అచంచలమైన దృఢ సంకల్పంతో పనిచేస్తూ యువజన కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేయాలని సూచించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలనే లక్ష్యంతో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు కష్టపడాలని పిలుపునిచ్చారు.యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థలోని సమస్యలపై యువజన కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని దిలీప్ రాజ్ తెలిపారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారి హక్కుల పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# మన శరీరంలో అసలు విటమిన్ బి12 ఏం చేస్తుంది..

### దీంతో కలిగే లాభాలేమిటి..?

విటమిన్ బి12 శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో ఒకటి. ఇది విటమిన్ బి కాంప్లెక్స్‌లో భాగం. ప్రపంచవ్యాప్తంగా సాధారణంగా కనిపించే పోషకాహార లోపాల్లో విటమిన్ బి12 లోపం కూడా ఒకటిగా ఉంది. మన నరాలు, ఎర్ర రక్త కణాలు ఆరోగ్యంగా ఉండటానికి ఇది ఎంతో అవసరం. శరీరంలోని అనేక ముఖ్యమైన విధుల్లో విటమిన్ బి12 కీలక పాత్ర పోషిస్తుండటంతో, దీని లోపం ఏర్పడితే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. శరీరంలో శక్తి స్థాయిలను నిర్వహించడంలో విటమిన్ బి12 సహాయపడుతుంది. కార్బోహైడ్రేట్లను శరీరం ఉపయోగించుకోగలిగే గ్లూకోజ్‌గా మార్చే ప్రక్రియలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. విటమిన్ బి12 లోపం ఉన్నవారిలో తరచూ అలసట కనిపించడానికి ఇది కూడా ఒక కారణంగా పేర్కొంటారు. అయితే శక్తి కోసం ప్రాసెస్డ్ ఎనర్జీ డ్రింక్స్‌పై ఆధారపడటం కంటే, సహజ ఆహార వనరుల ద్వారా విటమిన్ బి12 పొందడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మానసిక ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగకరంగా ఉంటుంది. విటమిన్ డి మాదిరిగానే ఇది కూడా డిప్రెషన్ నిర్వహణలో ముఖ్య పాత్ర పోషిస్తుందని పేర్కొంటున్నారు. విటమిన్ బి12 లోపం ఉన్నప్పుడు చిరాకు, అలసట, నిరాశ, ఆందోళన లేదా నర్వస్‌నెస్ వంటి లక్షణాలు కనిపిస్తాయి.

### గుండె ఆరోగ్యానికి..

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలోనూ విటమిన్ బి12 ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రక్తంలో హోమోసిస్టీన్ స్థాయిలు అధికంగా ఉండటం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె సంబంధిత సమస్యల ప్రమాదం పెరుగుతుంది. విటమిన్ బి12 హోమోసిస్టీన్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రించడంలో, ధమనుల్లో ప్లాక్ పేరుకుపోకుండా నిరోధించడంలో కూడా ఇది సహాయపడుతుంది. జీర్ణ వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి కూడా విటమిన్ బి12 అవసరం. శరీరంలో జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా ఆహారం సరిగ్గా జీర్ణం కావడానికి ఇది సహాయపడుతుంది. అలాగే మంచి జీర్ణాశయ బ్యాక్టీరియా ఎదుగుదలను ప్రోత్సహించడం, హానికరమైన బ్యాక్టీరియాను తగ్గించడం ద్వారా జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మం, జుట్టు, గోళ్ల ఆరోగ్యానికి కూడా విటమిన్ బి12 ఉపయోగపడుతుంది. కణాల పునరుత్పత్తిలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. చర్మంపై ఎర్రదనం, మచ్చలు, మొటిమలు వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు, గోళ్లు సులభంగా విరిగిపోకుండా బలంగా ఉండేందుకు కూడా ఇది తోడ్పడుతుంది.



### గర్భిణీలకు..

గర్భధారణ సమయంలో విటమిన్ బి12కి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది. శరీరంలోని డీఎన్ఏ తయారీలో ఇది అవసరమైన పోషకం. శిశువు ఎదుగుదల, అభివృద్ధిలో డీఎన్ఏ కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా ఫోలేట్‌తో కలిసి పనిచేయడం ద్వారా శిశువులో కొన్ని జన్యుపరమైన లోపాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. విటమిన్ బి12 ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా అవసరం. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించడం ద్వారా రక్తహీనతను నివారించడంలో ఇది సహాయపడుతుంది. రక్తహీనత వల్ల బలహీనత, అలసట వంటి సమస్యలు కనిపిస్తాయి. అందువల్ల శరీరానికి తగినంత బి12 అందడం రక్తహీనత ప్రమాదాన్ని తగ్గించడంలో ముఖ్యమైందిగా పేర్కొంటున్నారు.

### క్యాన్సర్లను తగ్గించేందుకు..

కొన్ని అధ్యయనాల ప్రకారం ఫోలేట్‌తో కలిపి విటమిన్ బి12 సప్లిమెంట్లను తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ప్రోస్టేట్, పెద్దపేగు, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ల విషయంలో దీని ప్రయోజనాలపై అధ్యయనాలు ఉన్నట్లు తెలిపారు. అయితే దీనిని క్యాన్సర్‌కు నిర్ధారిత నివారణగా పరిగణించకూడదు. మెదడు, జ్ఞాపకశక్తి, ఆలోచనా సామర్థ్యం వంటి కాగ్నిటివ్ ఫంక్షన్లను మెరుగ్గా ఉంచడంలో విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. దీని లోపం అల్జీమర్స్, డిమెన్షియా వంటి నాడీ సంబంధిత క్షీణత సమస్యలతో సంబంధం కలిగి ఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ఇటువంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గించడంలో తగినంత బి12 తీసుకోవడం సహాయపడుతుంది.

### నిద్రలేమి సమస్య ఉంటే..

నిద్ర విధానాన్ని క్రమబద్ధీకరించడంలోనూ విటమిన్ బి12 పాత్ర ఉంటుంది. శరీరంలో నిద్రకు సంబంధించిన హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిలో ఇది సహాయపడుతుంది. విటమిన్ బి12 లోపం నిద్రలేమితో సంబంధం కలిగి ఉంటుంది. నిద్ర–మేల్కొనే సమయాల చక్రంలో సమస్యలు ఉన్నవారిలో బి12ను ఉపయోగించే సందర్భాలు ఉంటాయి. నాడీ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండటానికి విటమిన్ బి12 అత్యంత ముఖ్యమైన పోషకాల్లో ఒకటి. సయనోకోబాలమిన్ అని కూడా పిలిచే విటమిన్ బి12, కేంద్ర నాడీ వ్యవస్థలో ముఖ్యమైన భాగమైన మైలిన్ ఏర్పాటుకు అవసరం. మైలిన్ తయారీ సక్రమంగా జరగకపోతే నాడీ సంబంధిత నష్టం కలిగే అవకాశం ఉంటుంది. తల్లుల్లో విటమిన్ బి12 లోపం ఉంటే పాలిచ్చే శిశువులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

## ఆరుష్‌కు కాంస్యం

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జైపూర్‌లో జరుగుతున్న 42వ సబ్ జూనియర్ నేషనల్ అక్వాటిక్ చాంపియన్‌షిప్స్‌లో తెలంగాణ స్విమ్మర్ ఆరుష్ దాస్ కాంస్యంతో మెరిశాడు. ఆదివారం జరిగిన బాయ్స్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ ఫైనల్‌లో ఆరుష్.. 29.44 సెకన్లలో లక్ష్యాన్ని పూర్తిచేసి మూడో స్థానంతో కాంస్యం సాధించాడు. సాయ్‌లో స్విమ్మింగ్ కోచ్ ఆయుష్ యాదవ్ పర్యవేక్షణలో శిక్షణ పొందిన అతడికి జాతీయ స్థాయిలో ఇదే తొలి పతకం కావడం గమనార్హం.

## బీసీసీఐ, భారత మేనేజ్‌మెంట్‌తో అంతరం లేదు..

### ఆటగాళ్ల పురోగతిపై చర్చిస్తూనే ఉంటాం..!

భారత క్రికెటర్లు తరచూ గాయపడడం, త్వరగా కోలుకోకపోవడం జట్టు కూర్పును దెబ్బతీస్తున్నాయి. ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటుండడంతో బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పనితీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. దాంతో, బీసీసీఐ అత్యవసర సమీక్షకు పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో సీఓఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. బీసీసీఐ, భారత మేనేజ్ మెంట్‌తో తమకు సత్సంబంధాలే ఉన్నాయని, తరచూ మాట్లాడుకుం టామని లక్ష్మణ్ వెల్లడించాడు. ఇటీవల కాలంలో విదేశీ పర్యటనకు భారత ఆటగాళ్లు అందుబాటులో ఉండడం లేదు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చేరిన వాళ్లు.. త్వరగా కోలుకోవడం లేదు. పునరాగమనం చేసినా మళ్లీ గాయాలతో సీఓఈ గూటికి చేరుతున్నారు. దాంతో, సీఈఓకి బీసీసీఐ, సెలెక్టర్ల మధ్య అంతరం ఏర్పడిందనే ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఈఓ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ స్పందిస్తూ.. కమ్యూనికేషన్ గ్యాప్ లేనేలేదని స్పష్టం చేశాడు.'భారత మేనేజ్‌మెంట్(మహిళలు, పురుషుల జట్లు), స్పోర్ట్స్ సైన్స్ మెడిసిన్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, సెలెక్టన్ కమిటీల మధ్య పరస్పర పహకారం చాలా బాగుంది. ఎలాంటి అవాంతరాలు లేవు. సీఓఈలో ఆటగాళ్లు కోలుకోవడం ఆస్యలం అవుతుంటే.. అసలు ఏం జరుగుతోంది? అనేది చీఫ్ సెలెక్టర్, హెడ్‌కోచ్‌లతో మాట్లాడిన అవసరముంది. కోలుకుంటున్న క్రికెటర్లు శ్రీలంక సిరీస్‌లో ఆడేందుకు సిద్ధంగా లేరు. రికవరీ అనేది ఆటగాళ్లు, జట్టుకు సంబంధించినది. కాబట్టి.. మా మధ్య చర్చ జరుగుతూనే ఉంటుంది' అని లక్ష్మణ్ పేర్కొన్నాడు.

## హై జంప్‌లో భారత్‌కు తొలి రజతం.. చరిత్ర సృష్టించిన బసంత్..!

అమెరికాలోని ఒరెగా వేదికగా జరుగుతున్న అండర్ 20 ఛాంపియన్ షిప్స్ 2026లో భారత అథ్లెట్లు పతకాల వేట కొనసాగిస్తున్నారు. జావెలిన్ త్రోలో పదేళ్ల నిరీక్షణకు తెరదించుతూ అశిష్ యాదవ్ రజతం కొల్లగొట్టగా.. హై జంప్‌లో బసంత్ కుమార్ మేఘ్వాల్ (ద్ఘుయిఖ్ ఖబఘుతీ వీవన్త్రఘ్రుశ్రీ) చరిత్ర సృష్టించాడు. పురుషుల ఫైనల్లో సత్తా చాటిన బసంత్ వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో వెండి వెలుగులు విరజిమ్మాడు.అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత కుర్రాళ్లు రికార్డులు పట్టేస్తున్నారు. జావెలిన్ త్రోలో భావి తారగా ఎదుగుతున్న అశీష్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించిన మరునాడే.. హై జంపర్ బసంత్ కుమార్ మేఘ్వాల్ సైతం వెండి పతకం గెలుపొందాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో భారత అథ్లెట్ రెండో ప్రయత్నంలో ఏకంగా 2.21 మీటర్ల ఎత్తు దూకాడు. తద్వారా వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో రెండో స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ అందుకున్నాడు.అండర్ 20 ఛాంపియన్‌షిప్స్‌లో భారత్‌కు హై జంప్‌లో తొలి పతకం సాధించిన బసంత్ చరిత్రకెక్కాడు. లాంగ్ జంప్‌లో షహన్వాజ్ ఖాన్ కాంస్యంతో మెరిశాడు. శనివారం పురుషుల జావెలిన్ త్రో ఫైనల్లో అశీష్ యాదవ్ 74.09 మీటర్ల దూరం ఈటెను విసిరి రెండో స్థానంతో రజతం పట్టేసిన విషయం తెలిసిందే. పదేళ్ల క్రితం నీరజ్ పసిడి గెలిచిన ఈ టోర్నీలో అశీష్ అంచనాలు అందుకుంటూ మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు.

## బంగ్లాదేశ్ పర్యటనపై అనిశ్చితి..

### కేంద్రం అనుమతి కోరనున్న బీసీసీఐ..!

భారత్‌లో టీ20 ప్రపంచకప్‌ను బాయ్‌కాట్ చేసిన బంగ్లాదేశ తో వన్డే సిరీస్‌పై అనిశ్చితి కొనసాగుతోంది. కొత్తగా ప్రకటిం చిన షెడ్యూల్ ప్రకారం ఈ ఆగస్టులోనే టీమిండియా బంగ్లా పర్యటనకు వెళ్లాలి. కానీ, ఇప్పటివరకూ బీసీసీఐ(దీజజ×) నుంచి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. ఇరుదేశాల బోర్డుల మధ్య సఖ్యత లేకపోవడం, భద్రతపరమైన ఆందోళనల నేపథ్యంలో కేంద్రం అనుమతి కోరనుంది బీసీసీఐ. బంగ్లాదేశ్ పర్యటన విషయంలో భారత బోర్డు సొంతంగా నిర్ణయం తీసుకోలేదని ఇండియా టుడేతో బీసీసీఐ ప్రతినిధులు చెప్పారు. బంగ్లాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం ద్వైపాక్షిక సిరీస్ నిర్వహణకు సిద్దంగా ఉన్నందున కేంద్రం అనుమతి తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది.

'బంగ్లాదేశ్ పర్యటన విషయంలో మేము కేంద్రం అనుమతి తీసుకుంటాం. ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చాకే నిర్ణయం ప్రకటిస్తాం. ప్రస్తుత పరిస్థితుల్లో మాకు మేముగా ఏ నిర్ణయం తీసుకోలేం. ఇప్పటివరకూ బంగ్లాదేశ్‌కు టీమిండియాను పంపాలా? వద్దా? అనేదానిపై ఏమీ ఆలోచించలేదు. అయితే.. త్వరలోనే ప్రభుత్వాన్ని సంప్రదిస్తాం. సిరీస్ విషయమై బంగ్లా బోర్డు మాకు లేఖ రాసింది. ఇప్పటికైతే ఇరుదేశాల బోర్డులు నిత్యం టచ్‌లోనే ఉన్నాయి' అని బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి.

### భద్రతకు హామీ..

సంపన్నమైన భారత క్రికెట్ నియంత్రణ మండలితో సంబంధాలు పునరుద్ధరణ కోసం బంగ్లాదేశ్ బోర్డు(దీజదీ) తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. భారత్‌లో టీ20 వరల్డ్‌కప్ ఆడేది లేదని బెట్టుచేసి చివరకు వేటుకు గురవ్వడంతో బుద్ధి తెచ్చుకున్న బీసీబీ.. ద్వైపాక్షకి సిరీస్‌కు సిద్ధమంటోంది. టీమిండియా వస్తే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తామని బంగ్లా క్రికెట్ బోర్డు సెక్యూరిటీ కమిటీ చైర్మన్ సయీద్ ఇబ్రహీం అహ్మద్ (ఝుఎవవస ×ఎతీఝష్త్రఅఎ చాష్త్రవవస) అన్నాడు. భారత జట్టుతో సిరీస్ జరిపేందుకు తాము ఏ చిన్న అవకాశాన్ని కూడా వదులుకోబోమని సయీద్ పేర్కొన్నాడు.

షెడ్యూల్ ప్రకారం నిరుడు జూన్‌లో టీమిండియా వన్డే సిరీస్ కోసం బంగ్లాదేశ్‌కు వెళ్లాలి. కానీ, అంతర్గత సంక్షోభం కారణంగా పర్యటన వాయిదా పడింది. దాంతో, షెడ్యూల్‌ను ఈ ఏడాది(2026) సెప్టెంబర్‌కు మార్చారు. కానీ, బంగ్లాలో హిందువులపై హింస, దాడులు.. ఐపీఎల్ నుంచి పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించడం వంటివి ఇరుబోర్డుల మధ్య దూరాన్ని పెంచాయి.